




వాస్తవాలకు ప్రతిరూపం

NCS IDNO: E20E71

# జన సందేశం

JANASANDHESHAM/COM NEWS

సంపుటి : 4 సంచిక :73 | 26-07-2025 | ఎడిటర్: పోశం నాగార్జున | పేజీలు - 6




## తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

» బిసిరిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బిజెపి
» కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాలం
» మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై25:**
ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్దంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




## మాల్దీవులకు భారత్ అండ

**- ప్రధాని మోడీ వెల్లడి**

**- రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం**

**న్యూఢిల్లీ,జూలై25:**
భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు.భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.



## చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి

**- బిజెపి నేతలకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్**

**హైదరాబాద్,జూలై25:**
భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు.

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా 28న జరపాలని సిఎం నిర్ణయం

**హైదరాబాద్,జూలై25 :**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు.

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

**ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు**

- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కామారెడ్డి,జూలై25:**
సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి..

## హెచ్‌సీఏలో మరో భారీ స్కాం




**హైదరాబాద్:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో మరో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. సీఐడీ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. సమ్మర్ క్యాంప్‌ల పేరుతో హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు అండ్ కో.. రూ.4 కోట్ల రూపాయలు కాజేసినట్లు సీఐడీ గుర్తించింది. గతేడాది మే 20 నుంచి మే 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించిన హెచ్‌సీఏ.. ప్రతీ క్యాంప్‌లో 100 మందికి చొప్పున దాదాపు 2500 మందికి పైగా క్రికెట్ కోచింగ్ ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు చెప్పింది.ఒక్కో క్యాంప్‌పై రూ.15 లక్షలు ఖర్చు చేసినట్లు చూపి.. రూ.4 కోట్ల రూపాయలు జగన్‌మోహన్‌రావు కాజేశారు.

## బీసీ సమాజాన్ని రేవంత్ అవమానించారు: రామచంద్రరావు



**హైదరాబాద్:**
ప్రధాని మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అవమానించారని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. రాహుల్‌గాంధీ ఏంటని తాము అడిగితే ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో రామచంద్రరావు చిట్‌చాట్ నిర్వహించారు. కన్వర్టెడ్ బీసీ అనే కొత్త పదాన్ని రేవంత్‌రెడ్డి తీసుకొచ్చారని.. ఆయనకు గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలని వ్యాఖ్యానించారు.రాష్ట్ర భాజపా కమిటీలో 20 పోస్టులే ఉన్నాయని రామచంద్రరావు అన్నారు. 8 ఉపాధ్యక్షులు, 3 ప్రధాన కార్యదర్శులు, 7 కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందున జంబో కమిటీ ఉంటుందన్నారు. గత ఐదేళ్లుగా తనకు పార్టీ పదవి లేదని.. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిని అయ్యానన్నారు. నాయకులు గ్రామాల్లోకి వెళ్లి పనిచేయాలని రామచంద్రరావు సూచించారు.



## రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

**- పాఠశాల కూలి ఏడురుగురు మృతి**

**జయపుర,జూలై25 :**
రాజస్థాన్ లోని ఝాలవర్ లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది.

## సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

» తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు
» మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్,జూలై25:**
బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు.

## బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

» కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
» ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
» బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
» మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై25 :**
రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు.

# కల్తీ మద్యం తయారీ లో 3 కేసులలో 16 మంది పై కేసు నమోదు

- 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలింపు.
- 870 లీటర్ల స్పిరిట్,100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యం,హీల్స్, లేబుల్స్ క్యాప్స్,ట్రాక్టర్,ట్రాలీ
- వెర్నాకార్,స్కూటీ స్వాధీనం
- మేళ్లచెరువు శివ పార్వతి వైన్స్ 2సీజ్



**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై25**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం నందు ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెర్వు మండలం రామ పురం గ్రామానికి చెందిన నకిలీ మద్యం కేసు లో విచారణ లో భాగంగా రామాపురం లో పలు ప్రదేశాల లో దాడులు నిర్వహించడం జరిగిందని ఇందులో రామాపురం,దొండపాడు కు చెందిన పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా రంగిశెట్టి సైదేశ్వర్ రావు అను వ్యక్తి ఇంటి నుండి 6 కాటన్ల నకిలీ మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనదన్నారు.అతని స్నేహితుడైన ప్రవీణ్ మరియు నరేష్ ల వద్ద నుండి 30 లీటర్ల స్పిరిట్ ను స్వాధీనం చేసుకోవడమైనది అనంతరం వారిని విచారించి డీలర్ కొట్టే నరసింహారావు అను వ్యక్తి తన బంధువుల పొలంలో పాతి పెట్టారన్న సమాచారం మేరకు అక్కడ తవ్వి తీయగా 50 కాటన్ల మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనదన్నారు అతనికి సహకరించిన నాగ సైదేశ్వర్ రావు, వీరభద్రం,గురువయ్య లను అరెస్టు చేయడమైనదని ఈ కేసు లో 9 మంది పై కేసు నమోదు చేసి 7 గురి ని రిమాండ్ కు తరలించడమైనదని హుజూర్ నగర్ ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి తెలిపారు ఇప్పటి వరకు ఈ నకిలీ మద్యం కేసు లో 3 కేసు లలో 16 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని వీరిలో 11 మంది ని అరెస్ట్ చేసి జైల్ రిమాండ్ కి తరలించమన్నారు. 3 కేసుల్లో కలిపి 870 లీటర్ల స్పిరిట్ ను,100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యం ను,హీల్స్,లేబుల్స్,కాప్స్ తో పాటు ట్రాక్టర్ మరియు ట్రాలీ వెర్నా కార,స్కూటీ ని స్వాధీనం స్వాధీనం చేసుకున్నామన్నారు.ప్రధాన నిందితుడు తోట శివ శంకర్ కోర్ట్ లో లొంగి పోవడం జరిగింది.అతని ని రిమాండ్ కు తరలించడమైనది.ఇతను మెల్ల చెర్వు లోని శివ పార్వతి వైన్స్ 2 నందు నౌకర్ నామా గా పని చేస్తున్నందున అట్టి షాప్ ను కూడా సస్పెండ్ చేయడం తో పాటు మూసి వేసి సీల్ చేశామన్నారు.ఇట్టి దాడులలో ఎస్సైలుజగన్ మోహన్ రెడ్డి,వెన్నెల లతో పాటు డీటీఎఫ్ సీఐ స్టీవెన్సన్ రామకృష్ణ ఎస్సై మరియు సిబ్బంది రుక్మ రెడ్డి ధనుంజయ్, నరేష్, నాగరాజు, రవి, మధు ,నాగయ్య, గోపి రెడ్డి, బాలు, ప్రవీణ్ పాల్గొన్నారు

# ఆగస్టు 11న జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి...




**పాలేరు, జనసందేశం, జులై 25:**
గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడు గన్యా నాయక్ అధ్యక్షులు భూక్యా నాగేశ్వరావు పిలుపునిచ్చారు.ఆగస్టు 11న జరిగే గిరిజన సంఘం రాష్ట్ర సదస్సు హైదరాబాద్ సుందరయ్య భవనంలో జరుగుతుందని ఈ సదస్సును జయప్రదం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల గిరిజన హక్కుల దినోత్సవం ప్రతి తండాల్లో గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ చేయాలని తండాలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శిమూడు గన్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గ హెడ్ కోటర్ కూసుమంచి కేంద్రంలో గిరిజన ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బసిరుద్దీన్ , గిరిజన సంఘం సీనియర్ నాయకులు గౌరవ సలహాదారులు భూక్యా కృష్ణ , సంఘం నాయకులుహలవాత్ నరసింహ, గుగులోతు నాగేశ్వరావు హలవత్ రామి తదితరులు పాల్గొన్నారు. జయప్రదం చేయండి .గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడు గన్యా నాయక్ అధ్యక్షులు భూక్యా నాగేశ్వరావు పిలుపునిచ్చారు.ఆగస్టు 11న జరిగే గిరిజన సంఘం రాష్ట్ర సదస్సు హైదరాబాద్ సుందరయ్య భవనంలో జరుగుతుందని ఈ సదస్సును జయప్రదం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల గిరిజన హక్కుల దినోత్సవం ప్రతి తండాల్లో గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ చేయాలని తండాలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శిమూడు గన్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గ హెడ్ కోటర్ కూసుమంచి కేంద్రంలో గిరిజన ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బసిరుద్దీన్ , గిరిజన సంఘం సీనియర్ నాయకులు గౌరవ సలహాదారులు భూక్యా కృష్ణ , సంఘం నాయకులుహలవాత్ నరసింహ, గుగులోతు నాగేశ్వరావు హలవత్ రామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు







**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25**
శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వైభవలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ గుప్త ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్,బెలీదే అనే అశోక్, పబ్బా ప్రకాశరావు, సోమ శ్రీశైలం,దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, మహంకాళి ఉపేందర్, బజ్జూరి శ్రీనివాస్, నూక రవిశంకర్ , బ్రాహ్మ0డ్ల పల్లి శివప్రసాద్ బ్రాహ్మ0డ్ల పల్లి పల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, గాయం శ్రీదేవి, పాటి వనజ, తెడ్ల పల్లవి,కొల్లూరి రత్నమాల దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో సిబ్బంది కొరతను తీరుస్తా

- సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద

**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై25**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ న్యాయస్థానాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లుగా గుర్తించానని నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆమె హుజూర్ నగర్ కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం పలికి తదుపరి నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభ లో ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని ఆమె తెలిపారు.సింగిల్ కోర్టుగా ఉన్నహుజూర్ నగర్ ను 6 కోర్టుల హుజూర్ నగర్ గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి కే దక్కిందన్నారు. న్యాయమూర్తులు,న్యాయవాదులు తమ తమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అలాగే మానసిక ఒత్తిడికి గురువుతారని అందువల్ల మానసిక శారీరక ఉల్లాసానికి న్యాయ స్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడా స్థలి ని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేశానని తనకు తన వృత్తి తృప్తిని కలిగించిందన్నారు. అంతకు ముందు ఆమెను న్యాయవాదులు గజమాల,శాలువా బొకే లతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆమె కోర్టును కూలంకుశంగా పరిశీలించారు రామస్వామి గుట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పి పి బొబ్బకోటిరెడ్డి, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్ కుమార్, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలూర్ లో బిజెపి విస్తృత స్థాయి సమావేశం...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కలిసికట్టుగా పనిచేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పిలుపు





**నిజామాబాద్, జన సందేశం జులై (25)**
ఆలూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ శాసన సభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతీ కార్యకర్త తన వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి, పార్టీ అభ్యర్థి ఎవరు అయినా కలిసికట్టుగా పని చేస్తేనే విజయం సాధ్యమవుతుంది అని పార్టీ గెలుపే మా అందరి లక్ష్యంగా ఉండాలి అని మండల స్థాయి నుండి బూత్ స్థాయివరకు అందరూ నిష్టతో పనిచేయాలి" అని సూచించారు.పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుర శ్రీకాంత్, మరంపల్లి గంగాధర్, నూతల శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు గంగాధర్, గిరీష్,డాక్టర్ అరుణ్, హర్ష హరీష్,రామ్ రెడ్డి మోతే శ్రావన్య, డిష్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లిబాబు...





**నేలకొండపల్లి, జనసందేశం, జులై 25:**
మండలం గువ్వల గూడెం గ్రామానికి చెందిన మీగడ గోపి యాదవ్ తండ్రిగారైన మీగడ పిచ్చయ్య అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం నాడు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య గారి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి అంత్యక్రియలలో పాల్గొన్నారు. బ్రతికి ఉన్నంతకాలం గౌరవంగా, జీవించిన పిచ్చయ్య మరణించడం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కన్నతండ్రిని కోల్పోయిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మల్లి బాబు యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బండారి ప్రభాకర్ యాదవ్ తో పాటు యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మొద్దులగూడెంలో వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



**దమ్మపేట, జనసందేశం, జులై 25:**
మండలం మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొదటి విడతలో మంజూరైన 30 ఇళ్ల బేస్‌మెంట్ నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా, మొత్తం 30 మంది లబ్ధిదారుల ఖాతాల్లో మొదటి విడత నిధులు లక్ష రూపాయలు జమ చేయబడ్డాయి. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా, మొద్దులగూడెం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మరియు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తి కావడంతో గ్రామంలో అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరనుంది. ఈ కార్యకామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వాడపల్లి రామారావు, దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంథని గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**నిజామాబాద్, జన సందేశం జులై (25)**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంథని గ్రామంలో అధికారులతో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లు పెంచడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల మీద ఈ చెట్లు నాటి వారికి అంకితం చేయాలి అని ప్రభుత్వం భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించాలని ఉద్దేశంతో ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు గత ప్రభుత్వ హయంలో కేవలం ఫోటోల కోసం మాత్రమే చెట్లు నాటే వారు అని ఏటా 200 కోట్ల ఖర్చు పెట్టి రెండు లక్షల మొక్కలు కూడా నాటని అసమర్ధ ప్రభుత్వం గత ప్రభుత్వమని సెలబ్రిటీలతో ఫోటోలకు మాత్రమే చెట్లు నాటే వారని ఇకనైనా వ్యక్తులు ఈ ప్రకృతిని కాపాడే విధంగా వ్యవహరించాలని కోరడం జరిగింది.

## బ్యాంకులను మరియు గోల్డ్ షాపులను సందర్శించి పలు సూచనలను చేసిన సీఐ చరమంద రాజు






**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25**
హుజూర్ నగర్ పట్టణంలోని బ్యాంక్ లు మరియు బంగారు షాపులను సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం హుజూర్ నగర్ సర్కిల్ సీఐ చరమందరాజు సందర్శించి బ్యాంక్ మేనేజర్ లకు మరియు బంగారు షాప్ యజమానులకు పలు సూచనలు చేశారు. బ్యాంక్ నందు స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న లాకర్లలను ఎప్పటికపుడు తనిఖి చేసుకోవాలి బ్యాంక్ మరియు బంగారు షాప్ లలో అలారం వచ్చే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.బ్యాంక్ మరియు గోల్డ్ షాప్ లలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు లోపల పూర్తిగా మరియు బయట వైపు రోడ్డు కూడా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బ్యాంక్ మరియు ప్రతి గోల్డ్ షాపు వారు గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని మరియు వారి యొక్క వివరాలు తెలుసుకోవాలి ఒకవేళ అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని బ్యాంక్ వారికి మరియు గోల్డ్ షాప్ వారికి సూచనలు చేశారు

## కనిపించని డ్రైడే ఫ్రైడే కార్యక్రమాం

**- పారిశుద్ధ్యాన్ని పట్టించుకోని అధికారులు**



**తిరుమలాయపాలెం జన సందేశం జూలై 25**
తిరుమలాయపాలెం మండలంలోని జల్లెపల్లి గ్రామం గ్రామాము డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాల్సింది కానీ ఎక్కడా నిర్వహించలేదు పంచాయతీ కార్యదర్శి స్థానిక వైద్య సిబ్బంది డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా అట్టి పనులు ఎక్కడ జరగలేదు గ్రామాలలోని వీధుల్లో నిలిచిన నీరు బురదమయంగా మారి ప్రజలు నడవడానికి కూడా వీళ్లేనంత బుర్రమయంగా మారాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గత ఏడాది రాష్ట్రంలోనే అత్యధికంగా విష జ్వరాల జాబితాలో జల్లేపల్లి గ్రామం మొదటి స్థానంలో ఉంది అదే పరిస్థితి ఈ సంవత్సరము జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది ఇప్పటికైనా అధికారులు పంచాయతీ కార్యదర్శు వైద్య సిబ్బంది కలిసి గ్రామంలోని ఉన్న మురికి వీధులను పారిశుద్ధ కార్మికులతో పరిశుభ్రంగా చేయాలని ప్రజలు అధికారులను పారిశుద్ధ్య సిబ్బందిని కోరుతున్నారు

# తండ్రి పేరు పై సేవ లు ఆదర్శనీయం

**-ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్**

**నిజామాబాద్, జన సందేశం జులై (25)**
శుక్రవారం మీనుగులస్మన్న 12వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు రాజా గంగారాం. రాజేశ్వర్ లు మండలంలోని చేపూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ హాజరై మీ నుగు లక్మన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి చేతుల మీదుగా 110 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 35 వేల రూపాయల విలువగల టి షర్ట్స్ లను పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పిల్లలు చిరుప్రాయంలో ఉండగానే మీణుగు లస్మన్న సతీమణి



పోసాని లోకం విడిచి వెళ్లిపోయింది. లక్మన్న పిల్లలే తన సర్వస్వంగా భావించి మరో వివాహం చేసుకోకుండా కష్టపడి చదివించి వారిని గొప్పవారిని చేశారన్నారు. ఈరోజు డిఎస్పి హోదాలో ఉన్న పెద్ద కుమారుడు,రాజా గంగారాం. హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగంలో ఉన్న చిన్న కుమారుడు రాజేశ్వర్.వారి తండ్రి త్యాగాన్ని మరవకుండా ఆయన పేరుపై సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం పోలీసు రాజేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో పదిమందికి సేవ చేస్తున్నామంటే కేవలం మాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మాకు నేర్పిన సేవా భావమే అందుకే ఈ ప్రక్రియను మేమెప్పుడూ సేవగా భావించలేదు బాధ్యతగా భావిస్తున్నామని వారి సందర్భంగా తెలుపుతూ ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చేతన కుమారి. ఉపాధ్యాయులు చంద్రకళ. గీతాంజలి.రవి. గంగాధర్. తాజా మాజీ సర్పంచ్ ఇందుర్ సాయన్న. సమాజ సేవకుడు గడ్డమీది లింగం గౌడ్. మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్. వీడీసీ అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్. మాజీ ఉపసర్పంచ్ డిష్ రాజు. డాక్టర్ శంకర్ దాస్. చిట్యాల పోశెట్టి. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలో అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలి..

- **రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి.**
- **అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండాలి..**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**




**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25.**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఆసుపత్రిలోని వివిధ శాఖలకు చెందిన హెచ్వోడిలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దావాఖానాకు వచ్చే పేషెంట్ల విషయంలో హౌస్ కీపింగ్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు నర్సింగ్ సూపరిండెంట్ హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ తెలిపారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్ పి హెచ్ ఐ ఎం ఎస్ నందు చేయాలని తెలిపారు. ఆసుపత్రి హెచ్ ఓ డి లు ఓపీలను జాగ్రత్తగా గమనించాలన్నారు వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని తెలిపారు ఓటి షెడ్యూల్ ప్రకారం అన్ని శస్త్ర చికిత్సలు, ఎం సి హెచ్ నందు డెలివరీలు ఎక్కువ జరిగేలా చూడాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే వ్యవహరించాలన్నారు టీబి రోగులు కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి మెరుగైన సేవలు అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ స్టోర్స్ విభాగం నందు మందుల స్టాక్ వివరాలు, ఆసుపత్రిలోని ఔషధ కమిటీ అత్యవసర ఔషధాలు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పేద ప్రజలకు ఎక్కువగా డబ్బులు వైద్యం విద్యకు ఖర్చవుతున్నావని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని తెలిపారు పీహెచ్సీ జిజిహెచ్ లకు రక్త పరీక్షల రిపోర్టులు ఆలస్యం కాకుండా ని విడుదల చేయాలని తెలిపారు సిటీ స్కాన్ ఎక్రే విభాగం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు సదరన్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు బ్లడ్ బ్యాంకు నందు అవసరమైన అన్ని బ్లడ్ గ్రూపులు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు ఆసుపత్రిలోని సీసీ కెమెరాలు అన్ని నిర్వహణలో ఉండేటట్లుగా చూడాలన్నారు వారంలో మూడుసార్లు శాఖల హెచ్ ఓ డి లు సమావేశమై సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిడెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయలత, డాక్టర్ శ్రీకాంత్, అన్ని విభాగాలకు చెందిన హెచ్వోడీలు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి..






- **పదవ తరగతి భవిష్యత్ కి మొదటి మెట్టు....**
- **విద్యార్థులు తెలుగు భాష లో పట్టు సాధించాలి.....**
- **భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలన ద్వారా పరిష్కరించాలి......**
- **జిల్లాలో యూరియా కొరత లేదు...**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకి అవగాహన కల్పించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పి హెచ్ సి ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి లో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుండి వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.టి హబ్, ఫార్మసి స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు. ఎ యన్ ఎం,ఆశ కార్యకర్తలు సీజనల్ వ్యాధులపై అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసూతి సేవలు పెంచేలా కృషి చేయాలని అన్నారు..డెంగ్యూ సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం పనులు చేస్తూ పరిశుభ్రత పాటించాలని డెంగ్యూ వ్యాధి గుర్తిస్తే వారి ఆవాసం నుండి 100 మీటర్ల పరిధిలో శానిటేషన్ చేపించటం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం లో భాగంగా మునగ మొక్కని నాటి సర్వ రోగ నివారణి మునగ చెట్టు అని మునగ యొక్క లాభాలు తెలిసేలా ఆ చెట్టు వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఐరన్ లోపం ఉన్న మహిళలకి మునగ చాలా ఉపయోగం అని తెలిపారు. పదవతరగతి ఫలితాలు భవిష్యత్ ని నిర్ణయించే మొదటి అడుగు అని బోర్డు పరీక్షలు అంటే భయపడకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పదవ తరగతి లో జరుగుతున్న తెలుగు సబ్జెక్ట్ ని విద్యార్థులచే చదివిపించారు అలాగే తెలుగు పదాలు చెప్పి విద్యార్థులతో రాపించారు.మాతృ భాష అయిన తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని అలాగే బేసిక్ మ్యాథ్స్ కుడా చేసేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకి తెలిపారు. పదవ తరగతిలోనే ఇంటర్ ఎంపీసి చదవాల, బై పి సి చదవాలా, ఇంకా ఏమైనా చదవాలా అని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ఇప్పటినుండే చదవాలని తెలిపారు.విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బాగా ప్రాక్టీస్ చేయాలని బాగా ప్రాక్టిస్తే చేస్తే పర్ఫెక్ట్ గా సబ్జెక్టు పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు.విద్యార్థులకి ప్రాక్టీస్ చేసేందుకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటినారు.భూ భారతి అర్జీలను జిల్లా కలెక్టర్ మునగాల తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ ఆర్జీలు పరిష్కరణ కొరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి లో పరిశీలించెందుకు రెండు బృందాలు ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కరించాలని అంతకుముందు ఆర్జిల వారీగా రికార్డులు జతపర్చాలని తెలిపారు.విద్య సంవత్సరం ప్రారంభం అయినందున సర్టిపికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తెలిపారు.రెసిడెన్సీ సర్టిపికెట్ కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన నేలమర్రి వాసి విద్యార్థి రాహుల్ కి నోట్ బుక్ ఇచ్చారు.జిల్లాలో యూరియా, డి ఎ పి కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని,ఈ వారంలోపు ఇంకా దిగుమతి అవుతుందని యూరియా ఎం ఆర్ పి ధర కే కొనుగోలు చేయాలని రైతులకి సూచించారు. వ్యవసాయ అధికారులు నానో యూరియా పట్ల రైతులకి అవగాహన కల్పిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ అన్నారు.మునగాల మండలంలో 5700 ఎకరాలు లో ప్రత్తి, 760 ఎకరాలులో వరి సాగు చేసారని ఇప్పటికే మొదటి విడత కింద అందరికి యూరియా పంపిణి చేశామని ఇంకా మండలంలో 5200 యూరియా సంచులు ఉన్నాయని ఈ స్టాక్ ఇంకా 20 రోజులకి సరిపోతుందని ఇంకో నాలుగు ఐదు రోజులలో మార్కుఫెడ్ నుండి లోడ్లు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మెడికల్ అధికారి రవీందర్,వ్యవసాయ అధికారి రాజు,ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు రామారావు, మంజుల,ఉపాధ్యాయులు విద్యా భవాని, అధికారులు,ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలు జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు నేరుసుల వెంకటేశ్వర్లు అగ్గిరేకుల నరసయ్య**

**తిరుమలాయపాలెం జన సందేశం జూలై 25**
వ్యవసాయ కార్మిక సంఘం తిరుమలాయపాలెం మండల మహాసభలు నేడు అనగా శనివారం ఉదయం 10 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య కార్యాలయ భవనంలో నాలుగవ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నేరుసుల వెంకటేశ్వర్లు కార్యదర్శి అంగిరేకుల నరసయ్య శుక్రవారం ఒక



ప్రకటనలో తెలియజేశారు మండలంలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి భవిష్యత్తులో వ్యవసాయ కూలీ సమస్యల మీద మండల స్థాయిలో కూలీల పెంపు ఉపాధి హామీ పథకం అమలు ఇల్లు ఇళ్ల స్థలాల సమస్యలపై ఉద్యమేస్తున్నట్టు తెలియజేశారు ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు పొన్నగంటి సంగయ్య కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కేవీరెడ్డి నంద్రాప్రసాద్ మండల స్థాయి నుండి అన్ని గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య కార్యకర్తలు హాజరు ఆవుతారాని తెలియజేశారు జిల్లా మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సెక్రటరీ కమిటీ నాయకులు పాల్గొంటారు

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓరా వెంకటేశ్వరావు పేరు పరిశీలన....?

**తిరుమలాపాలెం జన సందేశం జూలై 25**
సుమారు 30 ఏళ్ల పాటు వివిధ పార్టీల్లో కీలక పాత్ర పోషించిన ముదిరాజ్ సంఘానికి చెందిన ఓర వెంకటేశ్వరరావు పేరును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం బీఆర్ఎస్ పార్టీలో అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి భాష బోయిన వీరన్న కొనసాగుతూ ఉండగా బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు వ్యూహం రచించినట్లు తెలుస్తుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత ఆత్మీయులు రామ సహాయం నరేష్ రెడ్డి, నమ్మిన బంటుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు అనునిత్యం కృప చేస్తున్న బీసీ సమాజానికి చెందిన ఓర వెంకటేశ్వర పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనగణను సర్వే చేసి రాష్ట్రంలో బీసీలకు 46 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆలోచన చేసిన ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ ఆలోచనను ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలుస్తుందే.తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న ముదిరాజులు తిరుమలాయపాలెం మండలంలో 50% ఉన్న ముదిరాజుల ప్రాతిపదికన పేరు ఖరారు చేసినందుకు అధికార పార్టీ చెందిన ముఖ్య నాయకులు పరిశీలిస్తున్నట్లు సమాచారం తిరుమలాయపాలెం మండలంలో అందరికీ సుపరిచితుడైన ఓర వెంకటేశ్వరావు పేరును ఖరారు చేస్తే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 గ్రామ



పంచాయతీల పరిధిలో ఉన్న స్థానాల్లో గెలుపు నల్లేరు మీద నడకే అని ప్రజల భావిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా గోపూజ కార్యక్రమం

**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము నందు గోపూజా కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో శ్రీకోదండరామస్వామి భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరిగింది. ములుగు భాస్కర్ దంపతులు,గింజల నరేందర్ రెడ్డి దంపతులు,జూలకంటి ఉపేందర్ దంపతులు,మంచాల శ్రీధర్ దంపతులు,చెన్ను శ్రీనివాసరెడ్డి దంపతులు,సంగంరెడ్డి వీరారెడ్డి దంపతులు,నీలా సాయికుమార్ దంపతులు, పేరబోయిన వీరయ్య దంపతులు,రేపాల రమేష్ దంపతులు,ఉప్పతల ఉదయ్ శ్రీ,గోపూజ కు సహకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు గంధం అంజయ్య,తీపిరిశెట్టి హరీష్,మేరీగా కవిత,వేముల నరసింహారావు,కోల కృష్ణ ప్రసాద్,పెనుబేల్లి



హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు పాల్గొన్నారు గోపూజ అనంతరం శ్రీ కోదండ రామస్వామి భజన బృందం ఆచర్లగూడెం వారిచే అత్యంత వైభవంగా భజన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దూస చిన్న వీరయ్య, మలికంటి కోటయ్య,దొంగరి సత్యనారాయణ,పారెల్లి ఎల్లయ్య, రాములు పెంట గోవిందు,నల్లికంటి చిన్న రామయ్య, రాములపెంట ఉపేంద్ర, దొంగరి రాజ్యలక్ష్మి,యరగాని ఎలమంచమ్మ,యరగాని గోపాలం, మాడుగుల లింగయ్య,ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు

# వినియోగదారులకు వ్యాపారులు నాణ్యమైన వస్తువులు విక్రయించాలి

**- హుజూర్ నగర్ డివిజన్ వినియోగదారుల సంఘం కార్యదర్శి పందిరి యల్లారెడ్డి**

**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 25**
హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని వ్యాపారులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలని హుజూర్ నగర్ డివిజన్ వినియోగదారుల సంఘం కార్యదర్శి పందిరి యల్లారెడ్డి వ్యాపారులకు సూచించారు.శుక్రవారం హుజూర్ నగర్ టీజేఏ ప్రెస్ క్లబ్ నందు ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వ్యాపార సంస్థల వారు అన్ని అనుమతులతో లైసెన్సులు తీసుకోవాలని కోరారు.ప్రతి షాపు యజమాని జీఎస్టీ లైసెన్స్ పొంది ఉండాలన్నారు.ప్రతి వినియోగదారునికి జీఎస్టీ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.కల్తీ లేని వస్తువులను, ఆహార పదార్థాలను,నాణ్యమైన వస్తువులను మాత్రమే వినియోగదారులకు విక్రయించాలని యల్లారెడ్డి కోరారు.అదిక లాభాల కోసం ఆశపడి నకిలీ వస్తువులను విక్రయించినా నిల్వచేసిన వారిపై సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసి చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయించి సీజ్ చేయిస్తామని యల్లారెడ్డి హెచ్చరించారు అంతే కాకుండా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ నందు కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.




# వరంగల్ ఎయిర్‌పోర్టు.. భూసేకరణకు నిధులు విడుదల



వరంగల్: వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది.

# ఘనంగా సూర్య అన్న జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలి

**జన సందేశం జూలై 25**



మన ప్రియతమ నేత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య అన్న జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తాడ్వాయి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు , యువజన కాంగ్రెస్ నాయకులకు నమస్కారం శనివారం రోజున మన ప్రియతమ నేత,యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మంత్రి వర్యులు సీతక్క తనయుడు కుంజ సూర్య అన్న జన్మదిన సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 11:00 గంటలకు కేక్ కటింగ్ మరియు జన్మదిన వేడుకలకు నిర్వహించబడును.ఇట్టి కార్యక్రమానికి మంత్రి వర్యులు సీతక్క,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి,జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సరా?న్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.కావున భారీ సంఖ్యలో జిల్లా, మండల, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూనా.

# అశ్వారావుపేట, నియోజకవర్గం వైశ్య రాజకీయ రణభేరి ఇన్చార్జిగా ఎన్నికైన బిక్కుమళ్ళ

**జన సందేశం జూలై 25**



వైశ్య రాజకీయ రణభేరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేట నియోజకవర్గం వైశ్య రాజకీయ రణభేరి అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్. ములకలపల్లి మండల కేంద్రానికి ప్రముఖ వ్యాపారి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ జిల్లా కోశాధికారి. బిక్కు మల్ల సుధాకర్ ని. అశ్వరావుపేట వైశ్య రాజకీయ రణభేరి ఇంచార్జ్ ఎన్నిక చేయటం జరిగినది నన్ను ఇంచార్జ్ ఎన్నిక చేసినందుకు వైశ్య రాజకీయ రణభేరి . నిర్వహణ శ్రీ కచం సత్యనారాయణ గుప్తా కి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఆర్యవైశ్య మహాసభ మాజీ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు. కొదుమూరి దయాకర్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.ఇట్లు బిక్కు మల్ల సుధాకర్. అశ్వరావుపేట నియోజకవర్గం వైశ్య రాజకీయ రణభేరి ఇంచార్జ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా . అశ్వరావుపేట నియోజకవర్గం. ములకలపల్లి మండలం.

# వాలేగాం గ్రామ ప్రజల కొత్త ఆలోచన

**- పొరుగు గ్రామాలు కూడా ఫాలో అయితే బాగుంటుంది**

**జన సందేశం జూలై 25**
నిర్మల్ జిల్లా :-భైంసా మండలం వాలేగాం గ్రామ ప్రజానికం కొత్తగా ఆలోచించి పొరుగు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విషయానికొస్తే పట్టపగలే కొన్ని గ్రామాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండంతో తమ గ్రామానికి బిక్షాటనకు వచ్చేవారు, చిరు వ్యాపారస్తులు గ్రామస్థులు నిర్ణయించిన




సమయాలలో మాత్రమే రావాలని బోర్డులు పెట్టారు.అందులో ఎవరైనా చిరు వ్యాపారస్థులు, బిక్షాటన చేసేవారు ఉదయం ఆరు గంటల నుండి పది గంటల వరకు మళ్ళీ సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకే రావాలని, సమయం పాలన తప్పి వస్తే ఐదు వందల రూపాయల జరిమాన విదిస్తామని ఆ బోర్డులో పేర్కొన్నారు.ఇటీవల గ్రామాల్లో కొందరు అపరిచిత వ్యక్తులు పట్టపగలు గ్రామాల్లో తిరుగుతూ ఆభరణాలను దొంగించడం, మాయమాటలు చెప్పి బురిడీ కొట్టించడం లాంటివి ప్రతీ రోజు ఎక్కడో ఒక దగ్గర చూస్తూనే ఉన్నాము.ఈ విషయాన్ని గ్రహించిన గ్రామస్థులు ఇలా నిర్దేశిత సమయాన్ని కేటాయించడం పట్ల పలు గ్రామాల ప్రజలు దీనిని అనుసరిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

# అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు'

**జన సందేశం జూలై 25**
భద్రాద్రికొత్తగూడెం: దమ్మపేట మండలం సరోజనాపురం తెలంగాణ ఎన్సిపి పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సామెల్ ప్రజలను అప్రమత్తం చేశారు.



గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మరో రెండు మూడు రోజులు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. వాగులు పొంగిపొర్లుతున్నందున వాటిని దాటవద్దని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకవద్దని, సెల్ఫీల కోసం నీటి ప్రవాహాల దగ్గరికి వెళ్లవద్దని హెచ్చరించారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జన సందేశం జూలై 25**
మల్యాల మండల కేంద్రంలో గల మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన1184 పంపిణీ చేయడం జరిగింది.
అలాగే ఆరు షాది ముబారక్ మరియు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుంచి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగింది.
అలాగే గత10 సంవత్సరాలలో ఏనాడు యొక్క పేదోడికి ఇల్లు మంజూరు చేయలేదు.గత ప్రభుత్వంలో రైతులను తప్ప, తాలు పేరుతో అలాగే 40 కిలోల బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు కటింగ్ పెట్టి రైతులను ఇబ్బందులపాలు చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతదఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంచడం జరిగింది ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచిత కరెంటు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు , అభివృద్ధి చేశామన్నారు..
గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు.
అయినప్పటికీ ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకంలో కానీ అభివృద్ధిలో కానీ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, దారం ఆది రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, వెలుమా లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు కుల కాని మారుతి కనకట్ల జలంధర్, సొంత ప్రకాష్ రెడ్డి, మేక లక్ష్మణ్, మిర్తీ శీను , నక్కా అనిల్, నాగులపేట సంజీవ్, కటకం వినయ్, కంచర్ల లక్ష్మణ చారి, నల్గొండ సురేష్, మరి లక్ష్మణ్, బండి రవి బి.వి.రమణ, ఎండి ఇమామ్, దిండు ప్రవీణ్ మల్లయ్య, తిరుపతి రెడ్డి నరసింహారెడ్డి, శ్రీ కోటి శ్రీకాంత్, శంషుద్దీన్, శ్రీకాంత్, ప్రశాంత్ , బాబు, తదితరులు పాల్గొన్నారు

# పనుల పురోగతి గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**జన సందేశం జూలై 25**
శుక్రవారం హుస్నాబాద్ ఐఓసి లో హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ, అక్కన్న పెట, హుస్నాబాద్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనుల పురోగతి గూర్చి ఆయా శాఖల అధికారులు మరియు ఆర్డీఓ రామ్మూర్తి తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖల లో చేపడుతున్న ఏంజిఏన్ఆర్ ఈజీఎస్ సీసీ రోడ్, బి టి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్ జీ పి బిల్డింగ్, అంగన్వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు నరకడం తొలగించడం పనులు పలు శాఖల సమన్వయంతో పూర్తి చేసి రోడ్ నిర్మాణ పనులు మొదలవ్వాలి ఆదేశించారు.
హుస్నాబాద్ మున్సిపల్ లో సిసి రోడ్స్, మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్, మినీ స్పోర్ట్స్ హాల్, గవర్నమెంట్ కమ్యూనిటీ హాల్, విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, శాదిఖాన, రజక కమ్యూనిటీ హాల్, ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, మొదలు పెట్టిన పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కల వ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. టీజీఏంఎస్ఐడీసీ అధికారులు 150 పడకల ఆసుపత్రి పనులు మొదలవ్వాలనీ



తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మున్సిపల్ మరియు ఆయా మండలాల వారిగా శాంక్షన్ అయిన వాటిలో గ్రౌండింగ్ కానీ వాటిని వారు ఇల్లు కట్టుకోడానికి సుముఖంగా లేని వారైతే వారి రాత పూర్వకంగా లెటర్ తీసుకుని పేరు తొలగించి నిరు పేద లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. అలాగే గ్రౌండింగ్ లో ఉన్న నిర్మాణాలు ఆయా స్థాయిలో ఉన్న వాటి సమాచారాలు పంచాయతీ సెక్రెటరీ వద్ద ఉండాలని తప్పనిసరిగా ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. ఫర్టిలైజర్ సంబంధించి ఎరువులు ఈ మాసం లో 3140 మెట్రిక్ టన్నులు వచ్చాయని 850 బ్యాలెన్స్ ఉందని ఆగస్టు మాసం లో 3250 మెట్రిక్ టన్నుల అవసరం ఉందని, అన్ని షాప్ లో స్టాక్ రిజిస్టర్ మెయింటెన్ చెయ్యాలని రైతుల వారిగా భూమి వారికి అందించిన ఎరువుల వివరాలు అన్ని రిజిస్టర్ లో రాయాలని ఏఓ కి తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ సైతం ఈ నెల చివరకల్ల పూర్తి చెయ్యాలని ఏఈఓ లను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ నియోజిక వర్గానికి ఇచ్చిన టార్గెట్ నీ తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. వనమహోత్సవం లో భాగంగా ప్లాంటేషన్ ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలి. గవర్నమెంట్ భూముల్లో, నేషనల్ హైవే రోడ్ లకు ఇరు వైపుల కరెంట్ స్తంభాలకు దూరంగా దృఢంగా ఉండే మొక్కలు గ్రామం వారిగా టార్గెట్ ఫిక్స్ చేసి పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈత, తాటి చెట్లు పెట్టడానికి భూముల అన్వేషణ చెయ్యాలి. ప్రభుత్వ గురుకుల, పాఠశాల మైదానం లో రావి, వేప చెట్లు పెట్టించాలని ఏంఈఓ లకు తెలిపారు. నియోజకవర్గం లో పి ఎచ్ సి లో సీజనల్ వ్యాధుల గూర్చి అప్రమత్తంగా ఉండాలని, శానిటేషన్ డ్రైవ్ బ్లీచింగ్ స్ప్రే చేసేల పంచాయతీ అధికారులతో కలిసి చెయ్యాలి. ఇళ్లలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని శానిటేషన్, డ్రై డే తప్పనిసరి మానిటరింగ్ చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. అందరూ వేడి చేసినా నీటిని మాత్రమే తాగాలనే మెసేజ్ ను గ్రామాల్లో, పాఠశాలల్లో ప్రచారం చెయ్యాలి. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ లు శుభ్రం చేసి మంచి నీటిని ప్రజలకు సరఫరా చెయ్యాలని ఎక్కడైనా లీకేజీలు ఉండకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. వైద్య, గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులందరూ సీజనల్ వ్యాధులు రాకుండా సమన్వయంతో పని చెయ్యాలని ఆదేశించారు.

# జ్ఞాపకాల ఊరేగింపు పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయండి జన సాహితి

**జన సందేశం జూలై 25**
రచయిత, జర్నలిస్టు ఆవునూరి సమ్మయ్య రచించిన 'జ్ఞాపకాల ఊరేగింపు' పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని జన సాహితి హుజురాబాద్ సభ్యులు కోరారు. ఈ నెల 27వ తేదీ, ఆదివారం ఉదయం 11 గంటలకు హుజూరాబాద్ క్లబ్ ఆవరణలోని వి.ఎల్.ఆర్ కన్వెన్షన్‌లో ఈ సభ జరగనుంది.ప్రముఖ రచయిత, వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్.వేణుగోపాల్ ఈ వ్యాస సంపుటిని ఆవిష్కరించనున్నారు. న్యాయవాది, కవి, జర్నలిస్ట్ ముక్కెర రాజు అధ్యక్షతన జరిగే ఈ సభలో డా.ఎస్.తిరుపతయ్య, పుప్పాల శ్రీరాం, విప్లవ్ దత్ శుక్లా, హుస్సేన్, కందుకూరి అంజయ్య లు ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో సాహిత్య సృజనకారులు, కళాకారులు, సాహిత్యాభిమానులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జన సాహితి సభ్యులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పల్కల ఈశ్వర్ రెడ్డి, రవిశంకర్ శుక్లా, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, టీ.ఎస్.సింగ్, పూలు జగన్నాధం, బండి రమేష్, కొత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో వెలుగులోకి వచ్చిన భారీ మోసాలు




**జన సందేశం జూలై 25**
సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 496లో వేలిముద్రల మోసాలతో భూముల కబ్జాలు జరుగుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. 2007లో ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా నిరుపేదలకు 75 గజాల స్థలాలకు 680కి పైగా సర్టిఫికెట్లు జారీ చేయగా, ప్రస్తుతం వాటిలో అనేక ప్లాట్లు హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్లాయి. ఈ స్థలాల్లో భూమి ఖాళీగా ఉండటాన్ని చూసిన కొంతమంది యువకులు, చిన్నస్థాయి నాయకులు ఫేక్ స్టాంపులు, కలర్ జిరాక్స్ సర్టిఫికెట్లతో స్థలాలపై




అక్రమ కబ్జాలకు పాల్పడ్డారు. ఒక్క సర్టిఫికెట్‌ను 4 నుండి 5 మందికి వాడుతూ ప్లాట్లు ఆక్రమించారని నివేదికలు చెబుతున్నాయి. వైట్నర్‌తో ప్లాట్ నెంబర్లు మార్చడం, ఇతరుల పేర్లను జోడించి ఎడిటింగ్ చేసిన సర్టిఫికెట్లను చూపిస్తూ భూములను విక్రయించి కోట్లాది రూపాయలు దండుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.
స్మశాన వాటిక పక్కన ఉన్న భూములను "కల్లం స్థలం" అంటూ ఆక్రమించి గృహ నిర్మాణం చేసి విక్రయించడమేగాక, నకిలీ సెల్ఫ్ స్టాంపులు, ఎంఆర్ఓ సంతకాలతో కూడిన ఫోర్జరీ డాక్యుమెంట్లను ఉపయోగించి మోసాలు చేసినట్లు సమాచారం.ఇదే సమయంలో, గ్రామ పంచాయతీ అధికారులు ఇంటి నెంబర్లు ఇచ్చేటప్పుడు సరైన ధృవీకరణలు లేకుండా ఒక్క ఇంటి నెంబర్‌కు 10,000 నుండి 20,000 వసూలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటి టాక్స్ జారీ సమయంలోనూ ఇదే విధంగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు తెలిసింది.ఈ కుంభకోణంపై విచారణ జరిపి, ఫేక్ సర్టిఫికెట్లతో భూములు కబ్జా చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నకిలీ స్టాంపులు తయారు చేసిన ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మోసాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాశక్తి దేవాలయానికి భక్తుల రద్దీ

## -ఘనంగా జరిగిన సామూహిక కుంకుమ పూజలు





**జన సందేశం జూలై 25**
శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా కరీంనగర్ చైతన్యపురి ప్రాంతంలో వెలసిన మహిమాన్విత శ్రీ మహాశక్తి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. విసిరిన అశేష సంఖ్యలో భక్తులు అమ్మవార్ల దర్శనార్థం తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం జనసంద్రంలా మారింది.ఈ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. సాయంత్రం వేళ నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగాయి.శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి ప్రీతికరమైన రోజు కావడం, ఈ రోజు అమ్మవార్లకు పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. దేవాలయంలోని ముగ్గురు శక్తి స్వరూపిణులైన అమ్మవార్లను పూజించడంతో కుటుంబానికి సుఖసంతోషాలు చేకూరుతాయని భక్తులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి శ్రావణ శుక్రవారం ఉదయం అభిషేక పూజలు, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# కోవర్ట్ కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**జన సందేశం జూలై 25**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోవర్ట్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్. అబద్ధ ఆరోపణలు చేస్తూ పిచ్చి లేచినట్లు మాట్లాడితే ప్రజలే రాళ్లు తీసుకుని కొడతారు. ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్చే పరిస్థితి వస్తుంది అంటూ ఘాటు హెచ్చరిక జారీ చేశారు.
"బట్టలు వూడదీసి కొట్టే పరిస్థితి వస్తుంది"
బ్రోకర్ లా వ్యవహరిస్తూ, ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి మీద అప్రామాణిక ఆరోపణలు చేయడాన్ని తాకట్టు పెట్టి కౌశిక్ రెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. "బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే బట్టలు వూడదీసి కొట్టే పరిస్థితి వస్తుంది" అంటూ హెచ్చరించారు.
"పిచ్చి కుక్కలా మాట్లాడితే..."




కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ చూపిన అహంకార ధోరణిని బల్మూర్ వెంకట్ తీవ్రంగా తప్పుబట్టారు.ఓ పిచ్చి కుక్కలా మాట్లాడుతున్నావు. నీ మాటలు ప్రజలు సహించరు. నీ డ్రామాలు చూస్తూ జనం ఛీ కొడుతున్నారు అని ఆరోపించారు."కల్వకుంట్ల కుటుంబానికి జోకే పనిలో మునిగిపోయావు"హుజూరాబాద్ ప్రజలకు సేవ చేయడం మరిచిపోయి, ఈటెల రాజేందర్ ఎప్పుడైనా కాంగ్రెస్‌లో చేరతాడేమోనన్న భయంతో కౌశిక్ రెడ్డి కల్వకుంట్ల కుటుంబానికి జోకే పనిలో బిజీగా ఉన్నాడని ఎద్దేవా చేశారు."నీ బతుకు చివరకు కుక్కలు చింపిన ఇస్తరి అవుతుంది"చివరగా బల్మూర్ వెంకట్ ఘాటు వ్యాఖ్య చేస్తూ, ఇలాంటి అసభ్య వ్యాఖ్యలతో నువ్వు రాజకీయంగా కాదు, వ్యక్తిగతంగా కూడా ఓ చెడ్డ గుర్తింపుతో మిగిలిపోతావు. చివరకు నీ బతుకు కుక్కలు చింపిన ఇస్తరి అవుతుంది అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాస్తవాలకు ప్రతిరూపం
జన సందేశం
తెలుగు దినపత్రిక
26-07-2025

# పురాణీపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

-పురాణీపేట్,అలాగే పరిసర గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శబిరాన్ని ం సద్వినియోగం చేసుకోండి మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ వెల్లడి....





**జన సందేశం జూలై 25**
భీంగల్ మండలంలోని పురాణీపేట్ గ్రామంలో ఆదివారం 27 రోజున శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ మాట్లాడుతూ, భ భీంగల్ మండలంలోని ఇప్పటి వరకు 24 క్యాంప్ లు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. 25వ క్యాంప్ భీమ్గల్ మండలం గ్రామంలో పురాణీపేట్ నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు.ఈ వైద్య శిబిరంలో ఆర్థో, గైనిక్,జనరల్ మెడిసిన్,చిన్నా పిల్లల కు సంబంధించిన పీడియాట్రిక్, అలాగే సీజనల్ వ్యాధులు సేవలు ఉచితంగా అందిస్తుము ఈ అవకాశాన్నీ గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొనే డాక్టర్లు డా.గాళ్ళ సూర్య నారాయణ, డా. ప్రదిప్తి, డా.వి జైపాల్,డా.అనిల్ కుమార్, డా.శ్రీకాంత్, డాక్టర్ లతో సేవలందిస్తామని మేనేజింగ్ డైరెక్టర్ సాయి కుమార్ అన్నారు.షన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆత్మగౌరవ గర్జనకు వెళ్లిన టిఆర్ఎస్ కార్యకర్తలు







**దోమకొండ జులై 25 ఇందూరు వార్త ప్రతినిధి**
లింగంపేట మండలం కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మగౌరవ గర్జనక శుక్రవారం దోమకొండ మండలం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు వారిలో మాజీ ఏఎంసీ అధ్యక్షులు కుంచాల శేఖర్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ పాలకుర్తి శేఖర్ టౌన్ ప్రెసిడెంట్ బో రెడ్డి కిషన్ కానీగంటి నాగరాజు కడారి రమేష్ చిట్యాల రాజిరెడ్డి మన్నేసాయిరెడ్డి మీడియా కోఆర్డినేటర్ బుర్రి రవి ఐరెని రాజేందర్ అనుమాల అశోక్ బో రెడ్డి నాగరాజు నర్సింలు విజయ్ కొండ శీను రామ్మోహన్ రెడ్డి గాలయ్య మలబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం..

- యువత భవిష్యత్తుకు భద్రత కోసం ఫర్నిచర్ తయారీలో శిక్షణా కార్యక్రమం..
- హుస్నాబాదులో ఈనెల 27 తేదీన తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో








**జన సందేశం జూలై 25**
హుస్నాబాద్ ఈనెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ సిద్దిపేట జిల్లాల కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కళాకారులు విజయవంతం చేయండి తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ సిద్ధిపేట జిల్లా ఇంచార్జ్ వలస సుభాష్ చంద్రబోస్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి వలస సుభాష్ చంద్రబోస్ సీనియర్ కళాకారులు మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య చేతుల మీదుగా ఈనెల 27న హుస్నాబాద్ పట్టణంలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సకలకల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో హుస్నాబాదు పట్టణం లోని సిద్ధార్థ హై స్కూల్ లో ఈనెల 27 ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు ఉమ్మడి కరీంనగర్ సిద్దిపేట జిల్లా కళాకారులకు ఆహ్వానం తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో నిర్వాకులు వేముల వీరస్వామి దేవరాజు లక్ష్మయ్య జ్యోతి ఆంజనేయులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# లోకేశ్వరంలో ప్రోటోకాల్ రగడ..

- ఇరువురు చైర్మనలు
- నేలపై కూర్చుని నిరసన



**జన సందేశం జూలై 25**
నిర్మల్ జిల్లా :-లోకేశ్వరం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రోటోకాల్ రగడతో రసాభాసాగా మారింది. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరు కాగా ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావులకు స్థానిక అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో వారు నిరసనకు దిగి స్టేజీ ముందు బైఠాయించారు. తహసీల్దార్ నాయకుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఆయన ఇలాగే వ్యవహరించాలని ఆరోపించారు. ఎమ్మెల్యే నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వారు వినిపించుకోలేదు.

# 42. శాతం బిసి రిజర్వేషన్లు అమలు కావాలి

- తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేటపోశెట్టి



**జన సందేశం జూలై 25**
నిర్మల్ జిల్లా :-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42. శాతం బీసీ రిజర్వేషన్లను, అమలు చేయాలని కేంద్రం ప్రభుత్వానికి పంపితే బీసీబిల్లును అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ముస్లిం లను అడ్డుపెట్టి బీసీలను అన్యాయం చేయటం చాలా బాధాకర విషయం, ఇ. డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ల ను ఏ ప్రాతిపాదికన, అగ్రకులాలవారికి అమలు చేశారు. ఇ. డబ్ల్యూ. ఎస్. లొ రిజర్వేషన్స్ పొందుతున్నవారిలో, ముస్లిం కులాల వారు లేరా అని తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పో శెట్టి కేంద్ర ప్రభుత్వనికి ప్రశ్నించారు. ఒక వైపు రాష్ట్రంలో బీసీ బిల్లు పై బీజేపీ శాసన సభ సభ్యులు సంతకం చేస్తారు. మరో వైపు కేంద్రంలో మాత్రం బిసి బిల్లును వ్యతిరేకించడం, ఎంత వరకు సమంజసం, కేంద్ర ప్రభుత్వం నకు బీసీల మీద నిజాయతీ చిత్త శుద్ధి ఉంటె బీసీ బిల్లును తక్షణమే అమలు చేయాలీ. లేకుంటే కేంద్ర ప్రభుత్వ నికిఅధికారం లోకి రావటానికి కృషిచేసిన బీసీలు బీహార్ తదితర రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో ఓడించడానికి, వెనుకాడరని, అదె కోణం లొ తెలంగాణ రాష్ట్రంలో స్తానిక ఎన్నికలల్లో బీజేపీ కి చిత్తుగా ఓడించడం ఖాయమని, అదె విధంగా ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ కి కాకుండ స్వతంత్రంగా బీసీ అభ్యర్థులను రంగంలో దింపి బీసీ ల సత్తాను చాటుతామని, సుంకేట పో శెట్టి. తెలంగాణ బిసి ఉద్యమ వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ . ఒక పత్రిక ప్రకటన లొ తెలిపారు.
43

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీఓ శీనివాస్



**జన సందేశం జూలై 25**
గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల ప్రభావం పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ పాక శ్రీనివాస్ పంచాయతీ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్‌తో కలిసి ఎంపీడీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుధ్య చర్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ %-% “నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి డ్రైన్లు శుభ్రపరచాలి. బురదగా మారిన రహదారుల్లో మొరం వేసి వాహన రాకడకు సౌలభ్యం కల్పించాలి. బ్లీచింగ్ పొడి చల్లాలి. ట్యాంకులు శుభ్రపెట్టి మంచి నీటిని ప్రజలకు అందించాలి” అన్నారు. గ్రామస్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లను గుర్తించి, బాధితులను రక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి కుటుంబానికి పూలు, పండ్లు, నీడ ఇచ్చే ఆరు మొక్కలు పంచాలని సూచించారు. ఈ సమావేశంలో సూపరిండెంట్ కమలాకర్, ఎపిఓ చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీయస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టులో ఘనంగా ప్రారంభమైన శ్రావణ సప్తహా ఉత్సవాలు



**జన సందేశం జూలై 25**
మల్యాల మండలం ముత్యంపేట పరధిలోనీ కొండగట్టులో శ్రావణమాసం మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమైనట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో స్వామివారికి పాల పంచామృత అభిషేకం సహస్ర కుంకుమార్చన పట్టు వస్త్ర అలంకరణ అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అమ్మవారికి అభిషేకాలు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు వేద పండితులు నిర్వహించినట్లు తెలిపారు